క్లుప్తంగా

ఏజీపీలకు సన్మానం



సన్మానిస్తున్న లీగల్ సెల్ నాయకులు

గోదావరిఖనిటౌన్: ఇటీవల గోదావరిఖని కోర్టులో ఏజీపీలుగా నియామకమైన శాంతన్ కుమార్, సౌజన్య, పాండు రంగారావులను కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. కొప్పుల శంకర్ మాట్లాడుతూ నియామకానికి కృషి చేసిన ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, కాంగ్రెస్ లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్, నాయకులు మాదాసు శ్రీనివాస్, ముష్కె రవికుమార్, నరేశ్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను బుధవారం అంతర్గాం తహసీల్దార్ తూం రవీందర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఇందులో భాగంగానే బుధవారం ముర్మూర్ గ్రామానికి ప్రత్యేకాధికారిగా కొనసాగుతున్న తహసీల్దార్ గ్రామంలో కొనసాగుతున్న సర్వే సరళిని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యదర్శి సాదుల కమల, కారోబార్ పీతాంబర్, గ్రామస్థాయి అధికారులు ఉన్నారు.

విలీన సభ జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

గోదావరిఖని: న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను ఈనెల 28న నిర్వహిస్తున్నామని, సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న కోరారు. స్థానిక కోర్టు సమీపంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సభకు ప్రధాన వక్తగా పార్టీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్‌సింగ్ ఖట్కర్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ, ఎస్‌సీసీడబ్ల్యూయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకన్న, ఐఎఫ్‌టీయు నాయకులు ఇ.నరేష్, బి.అశోక్, చిలుక శంకర్, మేరుగు చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



టాస్ వేసి పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ రవీందర్

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలో ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి వాలీబాల్ పోటీలను అంతర్గాం తహసీల్దార్ తూం రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అంతర్గాం, పాలకుర్తి మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొనగా తహసీల్దార్ టాస్ వేసి ప్రారంభించారు. నిర్వాహకులు, ట్రస్టు చైర్మన్ అంగోతు రవినాయక్, వైస్‌చైర్మన్ సాయికిరణ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, ప్రణీత్‌గౌడ్, శ్రీకాంత్‌ను అభినందించారు. పంచాయతీ కార్యదర్శి అంకం రవికుమార్, వెంకట్రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మాడ నారాయణరెడ్డి, కోల సంతోష్‌గౌడ్ హాజరయ్యారు.

అయ్యప్ప శోభాయాత్ర



యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అయ్యప్ప మండల పూజ వేడుకల్లో భాగంగా బుధవారం రాత్రి అయ్యప్ప శోభాయాత్ర కనుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నుంచి కాలనీ పురవీధులు గుండా, షాపింగ్ కాంప్లెక్స్ నుంచి షిర్కె బస్‌స్టాప్ మీదుగా తెలంగాణ చౌరస్తా నుంచి అయ్యప్ప ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రామగిరి: సెంటినరికాలనీలోని చర్చిలో ప్రార్థనలు



సుల్తానాబాద్: నృత్యం చేస్తున్న చిన్నారులు



రామగుండం: ఒకటో డివిజన్ చర్చిలో కాంగ్రెస్ ప్రతినిధి హరిప్రసాద్

యైటింక్లయిన్‌కాలనీ/ఎలిగేడు/ధర్మారం/కాల్వశ్రీరాంపూర్/రామగుండం/ఓదెల/గోదావరిఖనిటౌన్/కమాన్‌పూర్: జిల్లావ్యాప్తంగా రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో క్రిస్మస్ వేడుకలు క్రైస్తవులు బుధవారం ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ యేసు పుట్టుక సర్వ మానవాళికి రక్షణ అందించిందన్నారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.



ధర్మారం: వేడుకల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



యైటింక్లయిన్‌కాలనీ: పాటలు పాడుతున్న యువతులు



జూలపల్లిలోని చర్చిలో ప్రార్థనలు



రామగిరి: నాగెపల్లి చర్చిలో ప్రార్థనలు



ఓదెల: పొత్కపల్లి చర్చిలో పాటలు పాడుతూ..



రామగుండం: చిన్నారులతో జిల్లా సంక్షేమాధికారి వేణుగోపాల్‌రావు



కాల్వశ్రీరాంపూర్: వేడుకల్లో మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్



ఎలిగేడు: ధూళికట్ట చర్చిలో..

వకీల్‌పల్లి గని ఉద్యోగులకు అభినందనలు



అభినందిస్తున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రెండు విభాగాల్లో రోలింగ్ షీల్డు సాధించిన వకీల్‌పల్లి గని ఉద్యోగులు, అధికారులను అభినందించారు. గని కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోలింగ్ షీల్డు పరిశీలించారు. ఎల్‌హెచ్‌డీ, కంటిన్యూస్ మైనర్ విభాగాల్లో రోలింగ్ షీల్డులు దక్కాయి. రెండు షీల్డులు సాధించడంలో సమష్టిగా కృషి చేసిన ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాముడు, గని ప్రాజెక్ట్ అధికారి నెహ్రూ, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, గని మేనేజర్ రవికిరణ్, సర్వే అధికారి అఫ్సర్‌పాషా, డీవైపీఎం శ్యాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

గోదావరిఖనిటౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను పార్లమెంట్‌లో అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని జాతీయ మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన తెలిపారు. రామగుండం నియోజకవర్గ అధ్యక్షుడు మాలెం మధు, టౌన్ ప్రెసిడెంట్ పిట్టల వెంకటి, నాయకులు బొమ్మక వెంకటేశ్వర్లు, సోగాల వెంకటి, దాసరి రామస్వామి, నూకల మొండి, రాజమల్లయ్య, నంది నాగేష్, కొండా కుమార్, ఎరుకల లింగమూర్తి, అందుకుల లింగయ్య, దాసరి ఎల్లయ్య, శీలం వెంకటి, నంది నరేశ్, కిష్టయ్య, రామరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొమిర గుట్టలు గుల్ల

- యథేచ్ఛగా గ్రానైట్ వ్యాపారం
- నిబంధనలకు విరుద్ధంగా జిలెటిన్స్ పేల్చుతున్న వైనం
- పంటపొలాల సాగుకు ఇబ్బంది పడుతున్న అన్నదాతలు
- పట్టించుకోని అధికారులు



కొమిర గుట్టలు

ఓదెల: మండలంలోని కొమిర గుట్టల్లో నిత్యం బాంబుల మోతతో గుట్టలు దద్దరిల్లుతున్నాయి. కొమిర గ్రామంలోని గుట్టల నుంచి పదేళ్ల నుంచి గ్రానైట్ వ్యాపారం కొనసాగుతోంది. నిబంధనలకు వ్యతిరేకంగా గుట్టల్లో జిలెటిన్ వాడటంతో పెద్దశబ్దాలతో చుట్టు పక్కల గ్రామస్తులు బెంబేలెత్తుతున్నారు. బాంబులమోతతో గుట్ట చుట్టూ ఉంటే కొమిర, చిన్నకొమిర, ఓదెల, జీలకుంట గ్రామాలకు చెందిన రైతులు వినికిడిని సైతం కోల్పోతున్నట్లు వాపోయారు. గుట్టలకు జిలెటిన్‌తో పాటు డిటోనేటర్లను వాడటంతో బండరాళ్లు రైతుల పంటపొలాల్లో పడటంతో పంటనష్టం జరుగుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వన్యప్రాణులకు ప్రాణగండం

ఓదెల–కొమిర గ్రామాల మధ్యలోని గుట్టల్లో నిత్యం బాంబుల మోతతో వన్యప్రాణులకు ప్రాణగండంగా మారింది. జగిత్యాలకు చెందిన వ్యాపారి కొమిర గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో గ్రానైట్ వ్యాపారం నడుతున్నారు. టన్నుల బరువు గ్రానైట్ రాయిలను డి–86కాలువ వెంట తీసుకెళ్లడంతో రోడ్డు పూర్తిగా గుంతలమయమైంది. ప్రభుత్వ ఉన్నతాధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వినికిడి కోల్పోతున్నాం



కొమిర గుట్టల్లో గత పదేళ్లుగా బండరాయిలు తీయడం కోసం పేల్చుతున్న బాంబుల పెద్దశబ్దాలతో వినికిడి కోల్పోతున్నాం. గ్రానైట్ రాళ్లను వెలికితీసేటప్పుడు వచ్చే చప్పుడుతో పశువులకు, వన్యప్రాణులకు ఇబ్బందిగా మారింది. బాంబులు పేల్చినప్పుడు ఎగిరిపడే బండరాళ్లతో ప్రమాదాలు జరుగుతున్నాయి. – కెసిరెడ్డి సునీత, కొమిర

సాగుకు ఇబ్బందులు



పదేళ్లకాలం నుంచి కొమిర గుట్టల్లో బాంబుల మోతతో సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వరినాట్ల సమయంలో, కోతల సమయంలో బండ రాళ్లు ఎప్పుడు మీద పడతాయోనని భయంగా ఉంది. క్వారీ గ్రానైట్ వ్యాపారం చేస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. – కొత్తిరెడ్డి సరోజన, కొమిర

జిలెటిన్ వాడకుండా వ్యాపారానికి అనుమతి

మండలంలోని కొమిర గుట్టల్లో గ్రానైట్ వ్యాపారం అనుమతితోనే నడుస్తోంది. జిలెటిన్ వాడకుండా 2033 వరకు గ్రానైట్ వ్యాపారం కోసం ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జగిత్యాల, కరీంనగర్‌కు చెందిన వ్యాపారులు కొమిర గుట్ట నుంచి గ్రానైట్ రాయిని తరలిస్తున్నారు. – శ్రీనివాస్, మైనింగు అధికారి, ఏడీ, పెద్దపల్లి

క్రీస్తు బోధనలు ఆచరణీయం



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పట్టణంలోని పలు చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ చైర్మన్ ప్రకాశ్‌రావు, కౌన్సిలర్లు ఉట్ల వరప్రదీప్, రఫీక్, రాజు, సునీత పాల్గొన్నారు.

యువతి వివాహానికి ఆర్థికసాయం

పాలకుర్తి: మండలంలోని బామ్లానాయక్‌తండాకు చెందిన ఇస్లావత్ మౌనిక వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ బదావత్ రాజునాయక్ సాయం అందించారు. గ్రామానికి చెందిన ఇస్లావత్ నీలమ్మ–రాజునాయక్ దంపతుల కుమార్తె మౌనిక వివాహం బుధవారం జరిగింది. వివాహానికి హాజరైన రాజునాయక్ ఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందజేశారు. శ్యాముల్, సరిత, కళావతి పాల్గొన్నారు.



ఓదెల: మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రాణాంతకంగా మారాయి. మండలంలోని గుండ్లపల్లె, ఓదెల, కొలనూర్ గ్రామాల్లో రోడ్డుపక్కనే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెలు తక్కువ ఎత్తు ఉండడంతో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పిచ్చిగడ్డి మొలిచినా తొలగించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

ఘనంగా వాజ్‌పేయ్ జయంతి



గోదావరిఖని: కేక్ కట్ చేస్తున్న నాయకులు



పెద్దపల్లిరూరల్: సీనియర్ నాయకులకు సన్మానం



కమాన్‌పూర్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



రామగిరి: నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



సుల్తానాబాద్‌రూరల్: గర్రెపల్లిలో..

పెద్దపల్లిరూరల్/గోదావరిఖని/జూలపల్లి/కమాన్‌పూర్/సుల్తానాబాద్‌రూరల్/రామగిరి: జిల్లా వ్యాప్తంగా మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీజేపీ నాయకులు వాజ్‌పేయ్ జయంతి, సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.

ఎస్సై బాధ్యతలు స్వీకరణ

ఓదెల: మండలంలోని పొత్కపల్లి ఎస్సైగా దీకొండ రమేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన అశోక్‌రెడ్డి రామగుండంకు అటాచ్ చేశారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని అంకంపల్లి గ్రామానికి చెందిన జిల్లెల్ల ఆగయ్య(50) మంగళవారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆగయ్య చిన్న కుమారుడు మంచిర్యాల పట్టణంలో సెంట్రింగ్ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈక్రమంలో అతడు అప్పులపాలయ్యాడు. కుమారుడు చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురైన ఆగయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి భార్య వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

పేద యువతి వివాహానికి చేయూత

ఎలిగేడు: మండలంలోని ముప్పిరితోటలోని నిరుపేద కుటుంబానికి చెందిన చీకటి లక్ష్మి–కీ.శే రామస్వామి దంపతుల చిన్న కూతురు ప్రత్యూష వివాహం నరసింహులపల్లికి చెందిన బుర్ర సతీష్‌తో బుధవారం ముప్పిరితోటలో వివాహం జరిగింది. ప్రత్యూష తండ్రి రామస్వామి పేగు క్యాన్సర్‌తో 10ఏళ్ల క్రితం మృతిచెందాడు. కాగా తల్లి లక్ష్మి మతిస్థిమితం సరిగా లేదు. అన్న, వదిన కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రత్యూష పెళ్లికి ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబం దాతల సాయం కోసం ఎదురుచూస్తోంది. విషయం తెలుసుకున్న సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం సభ్యులు వివాహానికి హాజరై రూ.20వేల విలువగల బీరువా, కూలర్, డ్రెస్సింగ్ టేబుల్‌తోపాటు నూతన దంపతులకు పట్టువస్త్రాలు అందజేశారు. సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజిగౌడ్, ఆ సంఘం రాష్ట్ర న్యాయసలహాదారు చీకటి సంతోష్‌గౌడ్, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి ఇల్లందుల అంజిబాబుగౌడ్, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పల్లెర్ల శారద, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్‌గౌడ్, నాయకులు అఖిలేశ్‌గౌడ్, ప్రభాకర్ గౌడ్, కొమురయ్యగౌడ్, మల్లేశంగౌడ్ పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

పెద్దపల్లిరూరల్: సమాజంలో మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని వక్తలు సూచించారు. పెద్దపల్లిలో బుధవారం క్వాలాతమ్‌కీన్ ఫౌండేషన్, లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 6నెలల టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. స్వయం ఉపాధి శిక్షణ కింద మహిళలకు ఎంబ్రాయిడరీ, టైలరింగ్‌లో ఆరునెలల పాటు శిక్షణ ఇప్పించినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు సయ్యద్ వాజహతుల్లా ఆయాజ్ పేర్కొన్నారు. క్లబ్ అధ్యక్షుడు వేల్పుల రమేశ్‌తో పాటు రాంకిషన్, సత్యనారాయణ, జైపాల్‌రెడ్డి, శశాంక, రాంరెడ్డి, మహేందర్‌రావు, రాంచందర్, అంజయ్య, జమీర్, రుబీనాబేగం, వాసియాతబస్సుమ్, అహ్మద్ హుస్సేన్ ఉన్నారు.